# The Story Of Mr. KC Rao

మీడియా ఫ్యాక్టరీ నుంచి ప్రచురణ

1st Edition - March 2015



# నాయకుడు

## ఒక సామాన్యుడి విజయ ప్రస్థానం

# నాయకుడు

**(అసాధారణ విజయం సాధించిన**
**ఒక సామాన్యుడి విజయప్రస్థానం)**

మీడియా ఫ్యాక్టరీ టీమ్

THE MEDIA FACTORY

**ది మీడియా ఫ్యాక్టరీ**

హైదరాబాద్

# Nayakudu

*(The Story of Mr. KC Rao)*

By **Media Factory Team**

© Media Factory Team

*1st Edition:* March, 2015

*Cover design:*
**Sridhar Ravula**

*Typesetting:JV Publishers*
jyothivalaboju@gmail.com

*Printed at:*
**Akruthi Offset Printers**
Chikkadpally, Hyderabad

Thanks to:
C.V.Ramana Reddy
K.Rajendar Rao

*For Copies:*
**The Media Factory**
1-1-310/36, Srinivas Castle,
Balaji Colony, Kothapet,
Hyderabad-500 035

Phone: +91 - 040-40207919
Mobile: +91 - 8008238834,
email: mediafactoryhyd@gmail.com
Website: www.newstv-live.com

Book price : Rs. 199/-

# మీతో ఒక్క క్షణం...

**తె**లంగాణా రాష్ట్ర ప్రజలకు ముందుగా శ్రీ మన్మధనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. దశాబ్దాల కలల తరువాత ఏర్పడ్డ మన సొంత రాష్ట్రంలో వస్తున్న తొలి ఉగాది ఇదే! ఈ సందర్భంలో మీడియా ఫ్యాక్టరీ అనే మా సంస్థ నుంచి 'నాయకుడు' పేరుతో ఒక పుస్తకాన్ని వెలువరించే ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పుడు మీ చేతుల్లో ఉంది ఇదే!

ఈ పుస్తకం నవల కాదు. ఉత్కంఠగా విడవకుండా చదివించడానికి ఇది హర్రర్ కథల పుస్తకం అంతకన్నా కాదు. సుదీర్ఘకాలంగా తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమ చరిత్రలో చివరి పద్నాలుగేళ్లను ఇక్కడ మీకు క్లుప్తంగా చెప్పబోతున్నాము.

ఎక్కడా విసుగు అనేది లేకుండానే వీలైనంత తక్కువ పరిధిలో అసలు విషయాన్ని చెప్పడానికే ప్రయత్నించాము. తెలంగాణా ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించి తెలంగాణా ప్రజల ఆశలకు ఊపిరులూదిన వ్యక్తి మన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారే అని మనకు తెలియంది కాదు. అందుకే తెలంగాణా రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం ఆయనకే అధికారపగ్గాలు అప్పగించి కృతజ్ఞత చాటుకున్నాము.

అయితే ఉద్యమనేత నుంచి అధికార పగ్గాలు స్వీకరించిన తరువాత ఆయన పాలన ఎలా సాగుతోంది? తెలంగాణా ప్రజలు ఆశించిన మేర ఆయన పనిచేస్తున్నాడా? దశాబ్దాల కలలు నిజమవ్వడం కోసం, తెలంగాణాను బంగారు తెలంగాణాగా మార్చడం కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలేంటి? చేపడుతున్న సంక్షేమ పథకాలేంటి? ఇవన్నీ మేము పరిశీలించాము. అధికార లెక్కలన్నీ మేము సేకరించాము. వివిధ పథకాలకు విడుదల చేస్తున్న నిధుల వివరాలూ తీసుకున్నాము. ఇప్పుడు ఇవన్నీ మీకు మేము అందించే ప్రయత్నమే ఈ 'నాయకుడు' పుస్తకం. కేసీరావు సారు పుట్టిన ఊరు చింతమడక నుంచి మొదలుకొని హైదరాబాద్ సచివాలయంలో కాలు మీద కాలు వేసుకుని ముఖ్యమంత్రి కుర్చీలో దర్జాగా కూర్చున్న పరిణామాల వరకూ వివరించాము.

అంతేకాదు, 2005లో ప్రారంభమై ఇప్పటికి పదేళ్లు పూర్తిచేసుకున్న మా 'న్యూస్ టీవీ – లైవ్ డాట్ కామ్' అనే వెబ్ బేస్డ్ ఛానెల్ ద్వారా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుగారి పనితీరుపై అభిప్రాయాలు సేకరించాము. ఇప్పుడు తెలుగులో వచ్చింది. కొద్దిరోజుల్లో ఇంగ్లీషు ఎడిషన్ విడుదల చేసే ప్రయత్నమూ చేస్తున్నాము.,

ఇక చదవండి...

**– పబ్లిషర్**

# నాయకుడు

**"ఉ**న్నత లక్ష్యాలనే కలిగి ఉండు. అత్యున్నతమైనదానిని సాధించాలని గాఢంగా కోరుకో" – నెపోలియన్.

అవును కేసీరావు ఇలాంటి లక్ష్యాన్నే ముందు పెట్టుకున్నాడు. పలుగూ, పార చేతబట్టి కొండను తవ్వాలనే డిసైడ్ అయ్యాడు. అనుకున్న ఫలితం రాకపోతే అది వచ్చేవరకూ మళ్లీ మళ్లీ శాస్త్రానుగుణంగా ప్రయత్నిస్తూనే ఉండాలని మహాత్మాగాంధీ చెప్పిన మాటలు ఆయన చెవుల్లో మార్మోగుతూనే ఉన్నాయి.

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ ఆయనలో సంకల్పం మాత్రం మరింత దృఢంగా మారుతోంది. అలా మార్చుకుంటున్నాడాయన. నీవు ధైర్యంగా ఉండు. మహోన్నత శక్తులు నీకు సహాయం చేయడానికి వస్తాయి అని ఎక్కడో, ఎప్పుడో చదివినట్టు జ్ఞాపకం వస్తోంది.

చాలామంది, చాలా సందర్భాలలో విజయాలు సాధిస్తుంటారు. ఆ సమయంలో జనం వీరికి జేజేలు పలుకుతారు. మీడియా ఆకాశానికెత్తేస్తుంది. వారు మనలో మరిన్ని ఆశలు రేకెత్తిస్తారు. మరిన్ని అంచనాలు పెంచుతారు. అంతా అనుకున్నట్టే జరిగితే బాగానే ఉంటుంది. కానీ వీరిలో కొందరు ఆ తరువాత ఆశించిన విజయాలు సాధించక చతికిలపడిపోతారు.

'ఫెయిల్యూర్' – ఈ ప్రపంచంలో అత్యంత భయంకరమైన పదం ఇదే!

ఒక మనిషి విజయం సాధించిన తరువాత ఆయనను ఓడించాలని కాచుకు కూర్చుంటుంది. దొంగదెబ్బ తీయడానికి పావులు కదుపుతుంది. ఒక్కోసారి అంత పనీ చేస్తుంది. ఒకసారి విజయం సాధించిన మనిషి, తరువాత కాలంలో అదే స్థాయిలో వైఫల్యాల బారిన పడతాడు.

వైఫల్యాల ప్రభావంతో అప్పటివరకు ఆయన సాధించిన విజయాలన్నీ కనుమరుగైపోతాయి. కాలగర్భంలో కలిసిపోతాయి. డిప్రెషన్‌కు లోనౌతాడు. చిత్రంగా వచ్చినట్టే వచ్చి వెంటనే కనుమరుగైపోతాడు. మనమూ మరిచిపోతాము. ఫెయిల్యూర్ అనే భూతానికున్న శక్తి అలాంటిది.

✤ ✤ ✤

ఇప్పుడు నేను చెప్పబోయేది ఒక అసాధారణ విజయం సాధించిన మామూలు మనిషి కథ ఇది. ఇక్కడ విజయం మాత్రమే ఉంటుంది. ఫెయిల్యూర్ ఉండదు. కారణం, ఈ విజయం ఒక వ్యక్తికి సంబంధించినది మాత్రమే కాదు. ఒక వ్యవస్థకు సంబంధించినది. దశాబ్దాల చరిత్రను తిరగరాసి చరిత్ర పుటల్లోకి ఎక్కిన అసాధారణ విజయం ఇది. ఇది సాధించింది మాత్రం బక్కపలచటి సాధారణ మనిషి.

ఆయన పూర్తిపేరు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. ఆయన్ని అందరూ 'కెసిఆర్' అని పిలుచుకుంటారు. జాతీయ మీడియా ఇతన్ని 'కె సి రావు' అని సంబోధిస్తుంటుంది. చరిత్ర సృష్టించిన ఈ మొనగాడు ఒక అణుబాంబుతో సమానం అంటే అతిశయోక్తి కాదేమో! అంతకంటే ఎక్కువే. ఈయన ఆదేశిస్తే నాలుగు కోట్లమంది జనం పిడికిళ్ళు బిగించారు. అణుబాంబులై కదిలారు. మందుపాతర్లై విరుచుకుపడ్డారు.

దాని ఫలితంగా స్వతంత్ర భారతదేశంలోనే ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ప్రత్యేక దేశాల కోసం కూడా ఇంత పెద్ద ఎత్తున యుద్ధాలు చేసి ఉండకపోవచ్చు. కానీ సొంతదేశంలోనే, కొత్తగా బంధం ఏర్పడ్డ రాష్ట్రంలోనే నీరు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న మోసంపై, అన్యాయంపై పిడికిలి ఎక్కుపెట్టారు. మా రాష్ట్రం మాకు కావాలి అని నినదించారు. కేసీరావు నాయకత్వంలో ప్రజలంతా ఒక్కటై సాధించారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది. ఈ అపూర్వ విజయం చూసి దేశం మొత్తం నివ్వెరపోయి చూసింది. ప్రపంచంలో ఉన్న మీడియా సంస్థలన్నీ ఈ విజయాన్ని కథలు కథలుగా చెప్పాయి. కళ్లకు కట్టినట్టు చూపించాయి. ఇదో చరిత్ర. ఈ చరిత్రను మరోసారి గుర్తుచేసుకుందాం!

✤ ✤ ✤

'సరిగ్గా అరవయ్యేళ్ల క్రితం...'

17 ఫిబ్రవరి 1954...

చింతమడక గ్రామం...

హైదరాబాద్ నుంచి సిద్దిపేట వెళ్లి సరిగ్గా 30 నిమిషాలు ప్రయాణం చేస్తే వస్తుంది. ఈ ఊర్లోనే రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు కేసీ రావు పురుడు పోసుకున్నారు. వీరిది వెలమ కుటుంబం. అప్పట్లో ఈ కులస్తులను ఇక్కడ దొరలు అనేవారు.

కేసీ రావుది చాలా పెద్ద కుటుంబం. అన్న రంగారావుతో పాటు ఎనమండుగురు అక్కలు, ఒక చెల్లెలు ఉండేది. రెండో అక్క పేరు లక్ష్మీభాయి. ఈమె కొడుకే ఇప్పటి హరీష్‌రావు. చింతమడకలో మూడో తరగతి వరకే ఉండేది. దాంతో ఆయన నాలుగు నుంచి ఎనిమిదో తరగతి వరకూ దగ్గరలో ఉన్న దుంపలపల్లిలో, ఆ తరువాత పది వరకూ దుబ్బాకలో చదివారు.

ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎమ్మే (తెలుగు సాహిత్యం) పూర్తిచేశారు. అనంతరం 23 ఏప్రిల్ 1969న శోభను వివాహమాడారు. వీరికి ఇద్దరు సంతానం. కొడుకు పేరు తారకరామారావు. కూతురు కవిత. సినీ నటుడు నందమూరి తారక రామారావు మీదున్న అభిమానంతో కొడుక్కి ఆ పేరు పెట్టారాయన.

విద్యార్థి దశలో ఉన్నప్పుడే రాజకీయ అనుభవం సంపాదించిన కేసీ రావు తెలుగుదేశం పార్టీలో చేరి 1985లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు. 1987–88 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో కూడా స్థానం సంపాదించాడు. 1992–93లో పబ్లిక్ అండర్ టేకింగ్ ఛైర్మన్ పదవిని నిర్వహించాడు. 1997–98లో కేబినెట్ హోదా మంత్రి పదవి లభించింది. అప్పుడాయన రవాణాశాఖ మంత్రిగా పనిచేశారు.

1999–2001 కాలంలో రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవిని కూడా నిర్వహించాడు. ఆ తరువాత అసలు కథ ఇక్కడే ప్రారంభమైంది. అనూహ్య మలుపులు తిప్పింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనను నిర్లక్ష్యం చేస్తున్నాడని, అందుకే అంతగా ప్రాధాన్యం లేని డిప్యూటీ స్పీకర్ పదవితో సరిపెట్టాడని ఆయన మనసులో ఒక అనుమానం మొదలైంది.

తెలుగుదేశం పార్టీలో ఇమడలేకపోయాడు. ఎలాగైనా బయటపడాలనే నిర్ణయానికి వచ్చాడు. కానీ రాష్ట్రంలో టీడీపీకి ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రెస్‌లోకి వెళ్లడానికి ఆయన మనసొప్పలేదు. తీవ్రమైన తర్జనభర్జనల అనంతరం ఆయన ఒక బలమైన నిర్ణయం తీసుకున్నాడు.

✣ ✣ ✣

"ఇద్దరి మధ్య వైరం సంభవించిందంటే అందుకు వారిలో ఒక్కరే కారణం కావొచ్చు. కానీ అది దీర్ఘకాలం సాగిందంటే ఇద్దరూ బాధ్యులే" – థామస్ పుల్లర్.

ఇక్కడ ఇద్దరి మధ్య ఏర్పడ్డ వైరం దీర్ఘకాలం సాగింది. చివరి ఫలితంలో మాత్రం ఒకరు కోట్లాది ప్రజల నీరాజనాలు అందుకుంటూ చరిత్ర సృష్టించారు. మరొకరు ఆ ప్రాంతంలో కాలగర్భంలో కలిసిపోయారు. ఇక్కడ చరిత్ర సృష్టించింది కేసీ రావు. ఓడిపోయింది చంద్రబాబునాయుడు.

"మీకు తెలుసా..? ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ప్రారంభించడానికి ముందు నేను ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను. ఎందరెందరో మేధావులతో పగలూ రాత్రిళ్లు తీరిక లేకుండా చర్చలు జరిపాను. నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణా ప్రాంతానికి ఎంతో అన్యాయం జరుగుతోందని మా పరిశీలనలో వెల్లడైంది" అని ఒక సందర్భంలో కేసీ రావు బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో ఈ పుస్తక రచయితతో వ్యాఖ్యానించారు.

"మేము ఎన్నో చర్చలు జరిపాము. ఎన్నో పుస్తకాలు చదివాము. ఎన్నో రికార్డుల్ని తిరగేశాము. చివరికి ఉద్యమం చేయడం తప్ప మరో మార్గం లేని ఒక నిర్ణయానికి వచ్చాము" అని ఆయన ఉద్వేగంగా చెప్పారు.

"మేము ఉద్యమం మొదలుపెట్టింది ఆషామాషీగా కాదు. ఒక పక్కా ప్లానింగ్‌తో ముందుకు వచ్చాము. మాలో ఉన్న నిజాయితీని ప్రజలు గుర్తించారు. మమ్మల్ని అక్కున చేర్చుకున్నారు" అని ఆయన చెప్పారు.

ఉద్యమ స్వరూపం ఒక రూపు సంతరించుకోవడంతోనే ఇక ఏమాత్రం ఆలస్యం చెయ్యలేదు. వీలైనంత త్వరగా బయటపడాలనే నిర్ణయానికొచ్చారు. డిప్యూటీ స్పీకర్ హోదాలో నియోజకవర్గంలోని నంగునూరులో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరయ్యారు. చంద్రబాబు ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీల్ని తీవ్రంగా విమర్శించారు. అది సంచలనం సృష్టించింది.

అప్పట్లో ఇప్పుడున్నట్టు టీవీ ఛానెళ్లు అంతగా లేవు. ఈ వార్త తెల్లారి అన్ని పత్రికల్లో పతాకస్థాయిలో వచ్చింది. రాష్ట్రంలో రాజకీయ కలకలం మొదలైంది. ఇది జరిగిన నాలుగైదు రోజులకే ఆయన తెలుగుదేశం పార్టీకి రాజీనామా సమర్పించేశారు.

✣ ✣ ✣

"ఎప్పుడొచ్చాడన్నది కాదు అన్నయ్యా, బుల్లెట్ దిగిందా లేదా...!!"

పోకిరి సినిమాలో మహేష్‌బాబు కోసం పూరి జగన్నాథ్ రాసిన పవర్‌ఫుల్ డైలాగ్ ఇది.

అవును కేసీ రావు కంటే ముందు ఎందరో నాయకులు ప్రత్యేక తెలంగాణా ఉద్యమాలు చేశారు. ఇందులో మర్రి చెన్నారెడ్డి ప్రముఖుడు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఈయన పవర్‌ఫుల్ నేతగా పేరు గడించాడు. తెలంగాణా ప్రజాసమితి పేరుతో రాజకీయ పార్టీ స్థాపించి ఎన్నికల్లో పది ఎంపీ సీట్లను గెలిచి కూడా తెలంగాణా సాధించలేకపోయారు. పైగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీకి అమ్ముడుపోయి డబ్బు, పదవులు సంపాదించారనే చెడ్డపేరూ తెచ్చుకున్నారు.

ఆ తరువాత చిన్నా చితకా లీడర్లు ఇలాగే ప్రత్యేక కుంపట్లు పెట్టారు. ఇంద్రారెడ్డి వంటి ఉత్సాహవంతులైన లీడర్లు కూడా కొద్దిరోజులకే ఇంటిదారి పట్టారు. తరువాత అలవాటు ప్రకారం కాంగ్రెస్‌లో కలిసిపోయారు. సుదీర్ఘంగా సాగిన తెలంగాణా ఉద్యమం ఎందరో కొత్త నాయకుల్ని తయారుచేసింది. అయితే ఉద్యమ లక్ష్యాన్ని సాధించడంలో మాత్రం ప్రతీ నాయకుడూ విఫలమయ్యాడు. ఇన్ని అనుభవాల నేపథ్యంలో ప్రత్యేక రాష్ట్రం అనేది ఒక కలగానే మిగిలిపోయింది. తెలంగాణా వస్తది అంటే నమ్మే పరిస్థితి లేకుండా పోయింది.

ఇలాంటి నెగెటివ్ మూమెంట్‌లోనే బుల్లెట్‌లా దూసుకువచ్చిన నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. మెరుపువేగంతో ఈయన తెలంగాణా అంతటా పర్యటించారు. ఉద్యమంపై కొత్త ఆశలు చిగురింపజేశారు. తెలంగాణా పల్లెల్లో వాడవాడలా, గుడిసె గుడిసెకూ తెలంగాణా జెండాలు చేరాయి.

"జై తెలంగాణా అనే పదంలో ఒక రకమైన ఉద్రేకం ఉంది. ఆ పదం పలికితేనే శరీరమంతా ఉద్వేగంతో నిండిపోతోంది. ఇది అత్యంత ప్రభావం చూపిస్తున్న పదం" అని అప్పుడు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న

సుష్మా స్వరాజ్ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ దగ్గర వ్యాఖ్యానించారు.

కేసీ రావుకు సిద్ధాంతపరంగా తగిన సలహాలు, సూచనలు ఇవ్వడానికి ప్రొఫెసర్ జయశంకర్ ఎప్పుడూ అందుబాటులో ఉండేవాడు. మేనల్లుడు హరీష్‌రావు, కేసీ రావుకు కుడిభుజంగా వ్యవహరించేవాడు. బహిరంగసభల నిర్వహణా ఏర్పాట్లను ఆయన చాలా పకడ్బందీగా నిర్వహించేవాడు.

ప్రారంభంలో కేసీ రావు కొడుకు తారక రామారావు, కూతురు కవితలు విదేశాల్లోనే ఉండడంతో కేసీరావు వెన్నంటి ఉండి అన్ని పనులూ చక్కదిద్దడంలో హరీష్‌రావు కీలకపాత్ర వహించారు. కరీంనగర్‌లో పెట్టిన మొదటి బహిరంగసభ అంచనాలకు మించి సక్సెస్ కావడం కేసీ రావు శిబిరంలో మరింత ఉత్సాహాన్నీ, ధైర్యాన్నీ నింపింది. ముఖ్యంగా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం, అదీ లక్షల సంఖ్యలో పాల్గొనడం ఎనలేని సంతోషాన్నీ, కొత్త ఆశలనూ కలిగించింది.

కరీంనగర్ సభ తరువాత 1 జూన్ 2001న మహబూబ్‌నగర్, మరుసటి రోజు నల్గొండలోనూ బహిరంగసభలు నిర్వహించారు. ఉత్తర తెలంగాణా, దక్షిణ తెలంగాణా అనే తేడా లేకుండా ఎక్కడ మీటింగ్ పెట్టినా జనం తండోపతండాలుగా వచ్చి చేరుతున్నారు.

అనంతరం జూన్ 4న నిజామాబాద్‌లో పెట్టిన బహిరంగ సభకు ఊహించని రీతిలో స్పందన వచ్చింది. హైదరాబాద్ నుంచి నిజామాబాద్ బయల్దేరిన కేసీ రావుకు మెదక్ జిల్లా రామాయంపేట దాటిన తరువాత నిజామాబాద్ జిల్లా సరిహద్దు భిక్నూర్‌లో అపూర్వరీతిలో స్వాగతం లభించింది.

భిక్నూర్ నుంచి మొదలు నిజామాబాద్ జిల్లా కేంద్రం వచ్చేవరకూ హైవే దారిపొడవునా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి రోడ్లకు ఇరువైపులా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టుకుని ఎదురేగారు. కామారెడ్డి ప్రాంతంలో లంబాడా యువతులు తమ వేషధారణతో వచ్చి ఆయన నుదుట కుంకుమ తిలకం దిద్దారు.

నిజామాబాద్ చేరేవరకూ దారి పొడవునా దాదాపు ప్రతి గ్రామంలోనూ తెలంగాణా జెండాలు ఎగురవేశారు. దాదాపు ప్రతి జెండా కార్యక్రమంలోనూ కేసీ రావు ఓపిగ్గా పాల్గొన్నారు. నిజామాబాద్ సభ హిట్టయ్యింది. తెలంగాణా రాష్ట్ర సమితి నేతల్లో ఆత్మవిశ్వాసం మరింత రెట్టింపైంది.

నిజామాబాద్ తరువాత జూన్ 5న అదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో, 21న వరంగల్లో నిర్వహించిన సభలూ విజయవంతమయ్యాయి.

❖ ❖ ❖

"ఒక వ్యక్తిని ఎదుర్కోవాలంటే బలం కావాలి. ఒక వ్యవస్థను సృష్టించాలంటే వ్యూహం కావాలి." తెలంగాణ రాష్ట్ర సమితి అనే ఉద్యమ సంస్థను ప్రారంభించి అప్పటికి రెండు నెలలే అయ్యింది. వెనుదిరిగి చూసుకుంటే ఎప్పుడో పదేళ్ల కిందే ప్రారంభమైనట్టు అనిపిస్తోంది. అంతటి నెట్‌వర్క్ తయారైంది.

అధినేత మనసులో ఏముందోగానీ మొదట్లోనైతే తెలంగాణ రాష్ట్ర సమితిని ఉద్యమ సంస్థగానే ప్రారంభించారు. ఇప్పుడు మాత్రం కేసీరావు శిబిరాన్ని కొత్తగా కొన్ని భయాలు వెంటాడుతున్నాయి. అప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పట్లో ఆయన సూపర్ పవర్ నేత. ఆయన్ను కాదని ఈయన బయటకు వచ్చాడు. ఉద్యమాన్ని ప్రారంభించాడు.

ఉద్యమంలో పాల్గొంటున్నవారందరూ నక్సలైట్లే అనే ముద్ర పడేలా ప్రభుత్వం ఒక కుట్ర చేస్తోందని కేసీరావు శిబిరంలో అనుమానం మొదలైంది. అప్పటికే రాష్ట్రంలో పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. ఉతర తెలంగాణలో పల్లెలన్నీ భయం గుప్పిట్లో గడుపుతున్నాయి. అటు నక్సలైట్లు, ఇటు పోలీసులు చెలరేగిపోతున్నారు.

తెలంగాణ పల్లెల్లో ఎన్‌కౌంటర్ జరగడం అంటే, హోటల్‌కు వెళ్లి ఒక కప్పు కాఫీ తాగినంత ఈజీగా తయారైంది. ఎన్‌కౌంటర్లు, మందుపాతర్లతో పచ్చని చెట్లన్నీ రక్తం చిందిస్తున్నాయి. పల్లెల్లో రాత్రి అయ్యిందంటే చాలు తెల్లారేసరికి ఎవరు 'మిగులుతారో' తెలియని పరిస్థితి నెలకొంది.

నక్సలైట్ల కార్యకలాపాలు ఉధృతంగా సాగుతుండడంతో పోలీసులకు అపరిమిత అధికారాలిచ్చింది ప్రభుత్వం. ఇక అప్పుడంతా పోలీస్ రాజ్యం. కూంబింగ్ పేరుతో పల్లెలపై విరుచుకుపడడం పోలీసులకు అలవాటుగా మారింది. నక్సలైట్లు కూడా తక్కువ తినలేదు. దొరికినోడిని దొరికినట్టు కాల్చిపడేస్తున్నారు. ఇన్ఫార్మర్ అనే నెపంతో కొందరిని, అధికారపార్టీ అనే పేరుతో మరికొందరిని ఏసెయ్యడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

సర్పంచ్ స్థాయి నుంచి మొదలుకొని ఒక్క ప్రజాప్రతినిధీ పల్లెల్లో ఉండే పరిస్థితి లేదు. అంతా పట్టణాల బాట పట్టారు. పట్టణాల్లోనూ నాయకుల్ని

దొరికించుకుని ఏసేస్తున్నారు నక్సలైట్లు. ఎక్కడ చూసినా భయం భయం...! ఈ నేపథ్యంలో అధికారపార్టీని కాదని కేసీరావు ఒక ఉద్యమం మొదలుపెట్టారు. ఇందులో ఇప్పటివరకూ కేసీ రావు మినహా ఆ స్థాయిలో పేరున్న నాయకులు అప్పటికి ఆయనతో జతకట్టలేదు.

ఉద్యమాన్ని ఉద్యమంగానే ఉంచితే ప్రభుత్వంతో ఇబ్బందులు తప్పేలా లేవని ద్వితీయశ్రేణి నాయకులు కేసీరావుతో చెప్పడం ప్రారంభించారు. ప్రభుత్వం కేసుల్లో ఇరికిస్తే తమ పరిస్థితి ఏంటని ఆవేదన చెందారు. ఒకవైపు ఉద్యమం ఊపందుకుంటోంది. మరోవైపు కార్యకర్తల్లో కొత్త భయాలు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేసీరావు శిబిరంలో అంతర్మథనం ప్రారంభమైంది. ఈ సమస్యనుంచి ఎలా గట్టెక్కాలో ఆలోచించడం మొదలెట్టారు. అంతా కలిసి చివరికి ఒక అవగాహనకు వచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని రాజకీయపంథాలోనే నడపాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిని రాజకీయపార్టీగా మార్చాలని డిసైడ్ అయ్యారు. ఉద్యమం ప్రారంభించిన రెండున్నర నెలల్లోనే అంటే 11 జూలై 2001న తెలంగాణ రాష్ట్రసమితిని రాజకీయపార్టీగా గుర్తించడం కోసం ఢిల్లీ వెళ్లి ఎన్నికల సంఘం వద్ద దరఖాస్తు పెట్టుకున్నారు.

రాజకీయపార్టీగా గుర్తింపుకోసం దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు వచ్చిపడ్డాయి. రాజకీయ ప్రక్రియ ద్వారానే తెలంగాణ సాధ్యం అని వాదిస్తూ ఈ ఎన్నిల్లో టీఆర్ఎస్ బరిలోకి దిగింది. తెలంగాణ అంతటా ఎన్నికల వేడి పుంజుకుంది. కేసీరావు దాదాపు ప్రతి పట్టణానికి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

తొలి ప్రయత్నంలోనే అధికార టీడీపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లతో తలపడ్డ టీఆర్ఎస్ మొత్తమ్మీద ఉత్తర తెలంగాణలో తన ప్రభావాన్ని చూపించింది. తెలంగాణ రాష్ట్ర సమితి పురుడు పోసుకున్న రెండున్నర నెలల్లోనే జరిగిన ఈ ఎన్నికల్లో ఊహించని రీతిలో కరీంనగర్, నిజామాబాద్ జడ్పీ పీఠాల్ని కైవసం చేసుకుంది. కరీంనగర్లో  కేవీ రాజేశ్వరరావు, నిజామాబాద్‌లో శనిగరపు సంతోష్‌రెడ్డిలు జడ్పీ ఛైర్మన్‌లు అయ్యారు.

తెలంగాణ మొత్తమ్మీద దాదాపు 1000 ఎంపీటీసీలు, 85 జడ్పీటీసీలతో పాటు మొత్తం తొమ్మిదింటిలో 2 జడ్పీ ఛైర్మన్లను తన ఖాతాలో వేసుకుంది. కొద్దిరోజుల తేడాతో ఆగస్టులో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు 3

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nayakudu**

*** * ***